ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNUSDAY 15TH APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 28 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 15 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 28 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బీహార్ సీఎం పదవికి నితీశ్ రాజీనామా

- కొత్త సిఎంగా బిజెపికి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక
- నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సమ్రాట్

పాట్నా,ఏప్రిల్14 బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత

➢ 2వ పేజిలో..



# దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లు

- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్14: దేశానికి గాంధీ, అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్య్ర పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని

తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన

➢ మిగతా 2వ పేజిలో..



## సమ్మె యోచన విరమించండి

- మా తలుపులు తెరిచే ఉన్నాయి
- ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

హైదరాబాద్,ఏప్రిల్14 ఆర్టీసీ పరిరక్షణ - ప్రజల ప్రయోజనాల దృష్ట్యా సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. చర్చల ద్వారా సమస్యలు

➢ మిగతా 2వ పేజిలో..



## అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

- గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్14 బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను

➢ మిగతా 2వ పేజిలో..

# దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

- రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం
- రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం
- అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు
- విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క

ఖమ్మం,ఏప్రిల్14 దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి

➢ మిగతా 2వ పేజిలో..





## పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

- కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి
- కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు
- కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్

ఖమ్మం,ఏప్రిల్14 పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శిం చారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు


➢ మిగతా 2వ పేజిలో..

## నోయిడా అల్లర్ల వెనక పాక్ హస్తం

- యూపి కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ వెల్లడి

లక్నో,ఏప్రిల్14 నోయిడాలోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలకు పాల్పడిన 300 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు. వేతనాల పెంపు, 8 గంటల పని కోసం సోమవారం కార్మికులు చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. నోయిడాలోని ఫేజ్-2, సెక్టార్ 60, సెక్టార్ 62, సెక్టార్ 84 సహా పలు ప్రాంతాల్లో కార్మికులు ఆందోళనకు దిగారు. పలు వాహనాలను తగులపెట్టి.. భద్రతా సిబ్బందిపై రాళ్లు రువ్వారు. జాతీయ

➢ మిగతా 2వ పేజిలో..



## అంబేద్కర్‌కు మోడీ నివాళులు

- దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషి అపూర్వమని వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్14 డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషి స్ఫూర్తిదాయ కమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి

➢ మిగతా 2వ పేజిలో..

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

- చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం
- దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి



న్యూఢిల్లీ,ఏప్రిల్14 రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవు తాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ

➢ మిగతా 2వ పేజిలో..

# నోయిడా అల్లర్ల వెనక పాక్ హస్తం

➢ మొదటి పేజి తరువాయి

రహదారి -9 సహా పలు రోడ్లను దిగ్బంధించారు. దీంతో నోయిడా- ఢిల్లీ సరిహద్దుల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య తలెత్తెంది. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువులు సైతం ప్రయోగించారు. అయితే, కార్మికుల హింసాత్మక ఘటనలపై ఉత్తర ప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ స్పందించారు. దాడిని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హింసగా అభివర్ణించారు. పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై ఇటీవల నోయిడా, మీరట్‌లలో నలుగురు అనుమానితులు అరెస్టయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. నిన్నటి దాడికి పాకిస్థాన్‌తో సంబంధం ఉందేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఆ కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు. అస్థిరతను సృష్టించే ఉద్దేశంతోనే ఈ ఘటన జరిగి ఉండొచ్చని ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి రాజ్‌భర్ చెప్పారు. రాష్ట్రంలో అస్థిరతను సృష్టించేందుకు దేశ వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తు న్నాయని మంత్రి ఆరోపించారు. ముజఫర్‌నగర్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కార్యక్రమానికి అంతరాయం కలిగించే కుట్రలో భాగంగానే ఈ అల్లర్లు జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. కార్మికులు ప్రశాంతంగా ఉండాలని, రెచ్చగొట్టే చర్యలకు, తప్పుడు సమాచారానికి ప్రభావితం కాకూడదని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలు వినేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు నోయిడా కు చేరుకుని కార్మికులతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి రాజ్ భర్ తెలిపారు.

# అంబేడ్కర్‌కు మోడీ నివాళులు

➢ మొదటి పేజి తరువాయి

ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.మరోవైపు అంబేడ్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్ర ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేడ్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు.

## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

**ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి**

**జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు**

సిద్ధిపేట,ఏప్రిల్14 పపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేడ్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేడ్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేడ్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

## ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

**గణపతి, సంతోష్,రత్నాబాయి, వార్త శేఖర్**

**తెలంగాణ పోలీస్ శాఖ వెల్లడి**

హైదరాబాద్,ఏప్రిల్14 తెలంగాణాకి చెందిన నలుగురు మావోయిస్టులు మాత్రమే ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని రాష్ట్ర పోలీస్ శాఖ వెల్లడించింది. కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియస్ గణపతి, పసునూరి అలియాస్ నరహరి అలియాస్ సంతోష్, స్టేట్ కమిటీ సభ్యులు జడే రత్నాబాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు ఉన్నారని పోలీస్ శాఖ వివరించింది.సాయుధ పోరాటం విరమించి.. జనజీవన స్రవంతిలో కలవాలంటూ ఇప్పటికే మావోయిస్టులకు డీజీపీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణా ప్రభుత్వ లొంగుబాటుతోపాటు పునరావాస విధానం ద్వారా లభించే ప్రయోజనాలు పొందాలను మావోయిస్టులకు పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే.మరోవైపు సోమవారం కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాల కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎల్ఓసీ కమాండర్ రూపీ రెడ్డి అలియాస్ రంగబోయిన భాగ్య (46) మరణించారు. సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం ఆమె స్వస్థలం. రెండు దశాబ్దాలుగా ఆమె అజ్ఞాతంలో ఉంటున్నారు.మూడు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్‌గా రూపీ రెడ్డి ఉన్నారు. ఆమెపై రూ. 5 లక్షల రివార్డు ఉంది. ఆమె మృతదేహానికి ఇప్పటికే పోస్ట్‌మార్టం పూర్తయింది. మంగళవారం సాయంత్రం ఈ మృతదేహం ఆమె స్వగ్రామానికి చేరుకోనుంది. బుధవారం రూపీ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

➢ మొదటి పేజి తరువాయి

వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల పక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

# అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

➢ మొదటి పేజి తరువాయి

రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను

తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

➢ మొదటి పేజి తరువాయి

ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

➢ మొదటి పేజి తరువాయి

కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# సమ్మె యోచన విరమించండి

➢ మొదటి పేజి తరువాయి

పరిష్కరించుకుందామని సంస్థ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.సమస్యలు చెప్పుకోవడానికి తమ తలుపులు తెరిచే ఉన్నాయి.. ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చునని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంశాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ డిమాండ్ల నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ సోమవారం ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో ఆ

శాఖ ఉన్నతాధికారులతో ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఆర్టీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆర్టీసీ సంస్థ నుంచి అధికారులు రాలేదని స్పష్టం చేశారు. అయితే ఆర్టీసీ యాజమాన్యం నుంచి లేఖ మాత్రం వచ్చిందన్నారు. కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని ఈ సందర్భంగా యాజమాన్యం స్పష్టం చేసిందని చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాలకు ఎన్నికలు సహా మరో 30 డిమాండ్లతో సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పైవిధంగా స్పందించారు.

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు. ఖమ్మం నుంచే కాంగ్రెస్ విజయం ప్రారంభమైందని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా

పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

# కోమల్లలో అంబేద్కర్ 135 జయంతి వేడుకలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) ఏప్రిల్ 14:

మండలంలోని కోమల్లలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సర్పంచ్ తో పాటు అంబేద్కర్ సంఘం నాయ కులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హైస్కూల్ ఆవరణలో మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వల్లాల అశోక్, బంద కుమారస్వామి. అన్నపు రెడ్డి, మాజీ ఎంపిపి మేకల వరలక్ష్మి నరేందర్. పేరబోయిన రవి, వెంకటస్వామి, పెంట సుమన్, బొల్లపల్లి కుమారస్వామి, బంద రవీందర్, మేకల మురళి తదితరులు పాల్గొన్నారు.

# రత్నాపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 14 అక్షరం న్యూస్:

రామగిరి మండలంలోని రత్నపూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు బోగే సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. మొదటగా అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రత్నపూర్ గ్రామం నుండి సెంటినరీ కాలనీలోని మార్కెట్ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళు లర్పిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు కళావేన రవి, కండె లక్ష్మి గట్టయ్య, కండె సాహితి పోశం తదితరులను శాలువాలతో సత్కరించారు. అలాగే అన్నప్రసాద వితరణలో సహకరించిన కొవ్వూరి రాజేందర్ (డీఈ ఇరిగేషన్), ముడుసు పెద్దయ్య జూనియర్ అసిస్టెంట్ (మున్సిపల్ శాఖా ), పంజా సంజీవ్ కుమార్ (ఈపీ ఆపరేటర్), మన్నాల సంజీవ్ (ఎస్‌డపీసి)లను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, సమాజంలో ఉన్న అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు, సమన్యాయం కల్పించారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు, స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆచరించి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రత్నాపూర్ లో బాబా సాహెబ్ జయంతి వేడుకలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 14 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, ఏ.ఎస్.ఐ ఈదునూరి.స్వామి,సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే.లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి.రమేష్, పున్నశీ మణితేజ, జుట్టు.యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్, మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్ బొంగురాల రవి,స్థానిక నాయకులు సుంకర విజయ్, భోగే.సతీష్, ఒర్రె సురేష్, ఇజ్జగిరి సంపత్,చెలుకల జవహర్,పొన్నం రాజేందర్ గౌడ్, రాయమల్లు,జీకేరాజ్, సూత్రం శ్రీధర్, కారోబర్ కొండపర్తి శ్రీనివాస్, పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ .అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



చిగురుమామిడి /ఏప్రిల్ 14: (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందుర్తి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అందే బాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ చింతపుల నరేందర్ హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకు ముందు గ్రామం లో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేందర్ మాట్లాడుతూ.... అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ ఫలాలు నేడు ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు అందుతున్నాయని, అందరు అనుభవిస్తున్న



పదవులు, హటరీదా ఆయన పెట్టిన భిక్ష అని, అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. అంబేద్కర్ కు నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ చింతపుల అనిల్,మాజీ జెడ్పిటిసి అందే స్వామి, వార్డు సభ్యులు, ఆందే స్వరూప, పూజా, తిరుపతి, బాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి సుమంత్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచయ్య,అందే చిన్న స్వామి, మాజీ వార్డు సభ్యులు అందే సురేష్,అందే పరుశురాములు,అందే దుర్గయ్య, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, సదానందం, చంద్రమౌళి, స్వామి, రాజు, తిరుపతి, మల్లేశం, పోచయ్య ,అంబేద్కర్ కమిటీ సభ్యులు, స్వేరో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ .అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు





చిగురుమామిడి /ఏప్రిల్ 14: (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందుర్తి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అందే బాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ చింతపుల నరేందర్ హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకు ముందు గ్రామం లో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేందర్ మాట్లాడుతూ.... అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ ఫలాలు నేడు ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాలకు అందుతున్నాయని, అందరు అనుభవిస్తున్న పదవులు, హటరీదా ఆయన పెట్టిన భిక్ష అని, అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. అంబేద్కర్ కు నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ చింతపుల అనిల్,మాజీ జెడ్పిటిసి అందే స్వామి, వార్డు సభ్యులు, ఆందే స్వరూప, పూజా, తిరుపతి, బాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి సుమంత్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచయ్య,అందే చిన్న స్వామి, మాజీ వార్డు సభ్యులు అందే సురేష్,అందే పరుశు రాములు,అందే దుర్గయ్య, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, సదానందం, చంద్రమౌళి, స్వామి, రాజు, తిరుపతి, మల్లేశం, పోచయ్య ,అంబేద్కర్ కమిటీ సభ్యులు, స్వేరో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డా:బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలి

- **జి.యం.లు**

రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 14 అక్షరం న్యూస్:

డా:బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలనీ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.

భారతరత్న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సింగరేణి సంస్థ ఆర్.జీ-3 ఏ.పి.ఏ ఏరియాల ఆధ్వర్యంలో స్థానిక రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణం ముందు గల ప్రాంగణం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఇట్టి వేడుకలకు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై పతాకావిష్కరణ గావించి జయంతి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ముందుగా బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభా కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ మన దేశం భిన్న సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, ఆహారపు అలవాట్లు కలిగిన దేశం.అణగారిన వారికి ప్రత్యేక హక్కులు అవకాశాలు ఉన్నప్పుడే బడుగు, బలహీనవర్గాలు, కార్మిక వర్గాలు అభివృద్ధి చెందుతాయని అంబేద్కర్ భావించి



వారికి ఆ దిశగా హక్కులు కల్పించారన్నారు. ఈ ప్రత్యేక అవకాశాలందుకుని అభివృద్ధి చెందిన వారు తాము పొందిన ఫలాలను ఇతరులకు కూడా అందేలా కృషి చేయాలన్నారు. డా:బి.ఆర్. అంబేద్కర్ కొందరి వాడు కాదని, అందరి వాడని అన్నారు. జయంతి సందర్భంగా స్థానికంగా ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.వేడుకల్లో భాగంగా జానపద కళాకారులు అంబేద్కర్ ఆశయాన్ని, గొప్పతనాన్ని వర్ణిస్తూ గీతాలు ఆలపించారు.

ఈ వేడుకల్లో ఎస్వోటు జిఎం బి.వి.సత్య నారాయణ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్సీ లైజన్ ఆఫీసర్ జి.మహేష్, ఎస్.టి.లైజన్ ఆఫీసర్ ఎల్.వినాయక్, ఓబిసి సంఘాల నాయకుడు తుమ్మ మధుసూదన్, ఎస్.సి, ఎస్.టి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బత్తుల శంకర్, బాలంకూస్, భుక్య కిషన్ నాయక్, మలోత్ రమేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, అధికారులు ఐలయ్య, చంద్ర శేఖర్, ఉదయ్ భాస్కర్, షబ్బీరుద్దీన్, సునీల్ ప్రసాద్, రాజేశం, సేవా కార్యదర్శి ఉమాదేవి, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా/ రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 14 :
మండలంలోనికుర్చపల్లిలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్నిఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహం ఏర్పాటు చేయడం గొప్ప కాదని, ఆయన సూచించిన మార్గంలో యువత పయనించడానికి, ఆయన ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గొట్టె విల్సన్, తోకల అనిల్, పార్నంది అశోక్, తోకల విజయ్ కుమార్, వెంకటయ్య, పార్నంది సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## విఠల్ నగర్ లో చలివేంద్రం ప్రారంభించిన మనాలి ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ మంగళవారం విట్టల్ నగర్ పోస్టాఫీస్ వద్ద మక్కాన్ సింగ్ సేవాసమితి ఆధ్వర్యంలో, పాముకుంట్ల భాస్కర్ నిర్వహణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు. ముందుగా బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మనాలి ఠాకూర్ గారి చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించి, వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు.

## ఎన్ టి పి సి ఎఫ్ సి క్రాస్ రోడ్ వద్ద అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు..

- ▪హాజరైన మంత్రి శ్రీధర్ బాబు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎఫ్సీఐ క్రాస్ రోడ్ వద్ద కొత్తగా ఏర్పాటు అయిన అంబేద్కర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ దుర్గం నరసయ్య కో కన్వీనర్ ఓ మేశ్వర్, అడ్వైజర్ బండారి కనకయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలను కవిత రెడ్డి వెంగళ బాబు భూలక్ష్మి స్వప్నప్రియ భరత్ గౌడ్ భేంద్రం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎన్ టి పి సి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ అతిథులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో లాలయ్య బాదే రాయనర్స్, బాదే అంజయ్య తదితరులు పాల్గొన్నారు



# నా ఆలోచనంతా నియోజకవర్గ అభివృద్ధి వైపు...

- త్వరలోనే కుర్చపల్లి కి గోదావరి జలాలు
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 14: నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కారిం చడానికి అంకిత భావంతో కృషి చేస్తానని, త్వరలోనే కుర్చపల్లికి గోదావరి జలాలు తీసుకవస్తానని





స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని కుర్చపల్లి గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డుతో పాటు నిర్మాణం పూర్తయిన రెండు ఇందిరమ్మ ఇళ్లను, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ బైకాన్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కుర్చపల్లిలో విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.2.24 కోట్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.85 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి త్వరలోనేకుర్చపల్లికి గోదావరి జలాలు తీసుక వస్తానని..నా ఆలోచనంతా నియోజకవర్గ అభివృద్ధి వైపే ఉంటుందని స్పష్టం చేశారు. గతంలో 15 ఏళ్లు ఎమ్మెల్యేగా పని చేసిన వ్యక్తి పేరు చెప్పుకోవడానికి సిగ్గు పడాల్సిన దుస్థితిని నియోజకవర్గ ప్రజలు ఎద ర్కొన్నారని, ప్రస్తుతం మా ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని గర్వంగా చెప్పుకునే విధంగా నా పని తీరు ఉంటుందని అన్నారు. గత ఎమ్మెల్యే తాగుడు.. తినుడు..ఎగురుడు.. దూసుకుడుతో చిల్లర పనులు చేస్తూ ప్రజాస్వామ్య విలువలను





మంటగల్పాడని పరోక్షంగా మాజీ ఎమ్మెల్యే రాజయ్యపై మండిపడ్డారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాం గ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మినుకూరి దేవేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ చెరుకు రాములు, తోటకూరి రమేష్, వట్టిపల్లి రవిందర్ రెడ్డి, వెంకటయ్య, కుమార్ గౌడ్, చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలి

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.



సుల్తానాబాద్,పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 14, అక్షరం న్యూస్.
భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతోత్సవ వేడుకల సంధర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు న్యాతరి ప్రభాకర్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, అంబేద్కర్ అంటరానితనాన్ని నిర్మూలించడంలో అట్టడుగు వర్గాల అభివృద్ధికి తన జీవితాన్ని ధారపోశారని కొనియాడారు. ముఖ్యంగా అట్టడుగు వర్గాలు రాజ్యాధికారాన్ని చేపట్టడానికి కోసం రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. రానున్న అంబేద్కర్ జయంతి వరకు సుల్తానాబాద్ లో ఐ'లాండ్ నిర్మాణంతో పాటు కాంస్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, తహసీల్దార్ ఎండి బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, టిపిసిసి మెదక్ జిల్లా అబ్జర్వర్ ఉట్ల వరప్రసాద్, సర్పంచులు కోదాటి సాయికిరణ్, గుండేటి దేవేందర్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు న్యాతరి ప్రభాకర్, ఉపాధ్యక్షులు చిలుక రాజేశం ఆరేపల్లి రాహుల్ ఆరెపల్లి రాకేష్ ప్రధాన కార్యదర్శి కన్నూరి ప్రభాకర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్ కడారి సునీల్ కల్లేపల్లి జానీ చిలుక సతీష్ బొల్లం లక్ష్మణ్ కోడి కనుకయ్య ముఖ్య సలహాదారు సంకెనపల్లి లక్ష్మణ్, న్యాయ సలహా దారులు కోడం అజయ్, రుద్రారపు నరసయ్య, కోశాధికారి అర్నకొండ నర్సయ్య, ఆసంపల్లి వాసు, క్యాదాసి చంద్రమౌళి,న్యాతరి శ్రీనివాస్, తిప్పారపు దయాకర్, కల్లేపల్లి దేవేందర్, కల్లేపల్లి శంకర్, కన్నం గంగయ్య, జోగు శ్రీనివాస్, మద్దెల లింగమ్మ, కల్లేపల్లి రజని, పల్లె శ్రీనివాస్ ఆసంపల్లి కనకయ్య, పంగ తిరుపతి, ఆవు నూరి సదయ్య, న్యాతరి శంకర్, ఆరేపల్లి కిరణ్, ఆరేపల్లి హేమన్ రాజు, చిలుముల ప్రదీప్,మియాపూర్ ఉప సర్పంచ్ పురెళ్ళ సదయ్య, క్యాదాసి సంజీవ్, రాజు, సంపత్, తోపాటు మండలంలోని అన్ని గ్రామాల నుండి అంబేద్కర్ సంఘ నాయకులు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
స్థానిక గోదావరిఖని రామగుండం మాల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు మాలెం మధు ,జనరల్ సెక్రెటరీ మర్రి ఐలయ్య మాట్లాడుతూ మాల విద్య ఉద్యోగాల్లో మాల కులస్తులపై వివక్ష చూపుతు 15వ స్థానంలోపే రోస్టర్ పాయింట్ లోఉండవలసిన దానిని 22వ స్థానంలో పెట్టి ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు కక్ష కట్టినట్టుగా మాపై వ్యవహరిస్తున్నాయని అన్నారు. రారున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఐక్యతకు తీసుకొచ్చి ఉద్యమం ప్రారంభిస్తామని తెలిపారు. అంబేద్కర్ గారు బోధించు సమీకరించు సాధించు అనే సూక్తిని ప్రజలకు వివరించాడని దానినే ఇప్పుడు ఆచరణలో పెడుతూ ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మందాల భాస్కర్, రేంజర్ల రాజేష్,మాదాసి రాహుల్ పాల్గొని జాతిని మేల్కొల్పి ప్రస్తుత పరిస్థితులను క్షుణ్ణంగా ప్రజలకు వివరించారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నీలకంటి రాము.ఎలకలపల్లి సర్పంచ్ ఎరుకల అంజి , టీం జనరల్ సెక్రెటరీ అందుగుల రాజేష్ ,సమన్వయకర్త నంది నరేష్,జన విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు ,జూపాక పోశం ,సలహాదారులు దేవ వెంకటేశం,కత్తెర మల్ల రమేష్ ,మల్లె పెల్లి నాగేష్ , పిట్టల వెంకటి, నంది నాగేష్, నూకల మొండి,సంబోధి మల్లయ్య,సంకే అశోక్,బొమ్మక వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధికడ మండ శ్రీహరికొండా సురేష్,మాజీ కార్పొరేటర్ జేవి రాజు,పులి మోహన్,కోళ్ల కనకయ్య,అయోధ్య రవి,డివిజన్లకు సంబంధించిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇందిరమ్మ కాలనీలో అంబేద్కర్ జయంతి

- సమానత్వానికి అంబేద్కర్ స్ఫూర్తి అవసరం



జ్యోతినగర్, ఏప్రిల్ 14: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో సమాజంలో సమానత్వం సాధ్యమని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పోరాడాలని వక్తలు పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో అంబేద్కర్ భవన నిర్మాణ స్థలంలో డా. మార్షల్ దుర్గం నగేశ్ ఆధ్వర్యంలో 135వ జయంతి వేడుకలు నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కట్ట విశ్వనాథం, ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, ముడిమడుగుల మల్లన్నలు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను కొనియాడుతూ విద్య, సమాన హక్కుల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో శంకర్, పుట్ట రాజన్న, కుమార్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, శాంతికుమార్, లవన్‌కుమార్, గన్న మహేష్, రామటింకి విశ్వనాథ్, చందనగిరి తిరుపతి, దూట రాజు, దూట సుజాత, జాడి రమేష్, మోహన్, గురవయ్య బానయ్య, లక్చయ్య, కుమార్, దేవదానం, నాయకపు రాణి, నర్మద, బండి లక్ష్మీ, కుక్క కనకమ్మ, దేవేంద్ర, చందనగిరి లక్ష్మీ, రామటేంకి రాజమ్మ, లక్ష్మి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్ణకారులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

- ఎస్.ఐ.చంద్రకుమార్



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 14, అక్షరం న్యూస్.

స్వర్ణకారులు తమ షాపుల్లో విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సుల్తానాబాద్ ఎస్.ఐ.చంద్రకుమార్ సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్లో మంగళవారం జిల్లా స్వర్ణకారుల సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రికవరీ కేసులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.మాట్లాడుతూ, స్వర్ణకారులు బంగారు ఆభరణాల తయారీ, ఇతరత్రా లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఇందుకోసం రిజిస్టర్లు మైంటైన్ చేయాలని సూచించారు. వివాదాస్పద వ్యక్తులు వచ్చిన సందర్భాల్లో గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. లావాదేవీలకు వచ్చేవారి ఆధార్ కార్డులను కూడా పరిశీలించాలన్నారు. అవసరమైతే జిరాక్స్ కాపీలను స్వీకరించాలని చెప్పారు. అపరిచిత వ్యక్తులతో లావాదేవీలు జరుపవద్దని హెచ్చరించారు. వారి కుటుంబ నేపథ్యాన్ని కూడా గమనించాలన్నారు. పెద్ద మొత్తంలో బంగారం తీసుకోవచ్చే వారిని ప్రధానంగా గమనించాలని ఎస్సై తెలిపారు. గతంలో పోలిస్తే రికవరీ కేసులు తగ్గాయని ఆయన అన్నారు. రికవరీల విషయంలో అకారణంగా పోలీసులు వేధింపులు జరపరని తెలిపారు స్వర్ణకారులు ఎప్పటికప్పుడు తమకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామోజీ రాజు కోశాధికారి కనపర్తి భాస్కర్ గౌరవ అధ్యక్షుడు వెంకట నరసయ్య ముఖ్య సలహాదారులు కందుకూరి ప్రకాష్ రావు తో పాటు జిల్లా మండల నాయకులు పోలాస సత్యనారాయణ ఈశ్వర చారి రామ్మూర్తి కట్ట నాగేష్ రాజమౌళి శ్రీధర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.


## గుండ్రపల్లిలో అలరించిన 'పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**గురువులకు ఘనంగా సన్మానం చేసిన విద్యార్థులు**



మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ/ ఏప్రిల్ 15

(అక్షరం న్యూస్) కొత్తగూడ మండలంలోని దుర్గారం గ్రామ పంచాయతీ పరిధిలో గల గుండ్రపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల (ఎంపీపీస్ ) ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఏళ్ల క్రితం ఇదే పాఠశాలలో చదువుకుని, ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులందరూ ఒకే వేదికపైకి వచ్చి పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఈ కార్యక్రమం కేవలం కలుసుకోవడానికే పరిమితం కాకుండా, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల పట్ల కృతజ్ఞత చాటుకోవడానికి వేదికైంది. పాఠశాల ఉపాధ్యాయులు జాటోత్ జుమ్యాలాల్ మరియు బాదావత్ సరియాలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పూలమాలలతో వారిని గౌరవించి, తమ ఎదుగుదలలో ఉపాధ్యాయులు పోషించిన పాత్రను ఈ సందర్భంగా విద్యార్థులు కొనియాడారు. చదువుకున్న రోజుల్లోని అల్లరి, ఆటపాటలు, ఉపాధ్యాయుల క్రమశిక్షణ వంటి విషయాలను గుర్తుచేసుకుంటూ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు. ? ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు, పూర్వ విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.



# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

- జై భీమ్ నినాదాలు మారుమోగిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు
- డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్

శేరిలింగంపల్లి అక్షరం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 14: అంజయ్య నగర్ డివిజన్ పరిధిలో అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా సిద్ధిక్ నగర్ కాలనీ చౌరస్తా లో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి "జై భీమ్" నినాదాలతో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం సమానత్వానికి ప్రతీకగా నిలిచిందని, అన్ని కులాలు, వర్గాలు సమానంగా జీవించే సమాజాన్ని నిర్మించడమే ఆయన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాల హక్కులను పరిరక్షించేందుకు, వారికి విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో అసమానతలను తొలగించి సమాన హక్కులు కలిగిన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత అంబేద్కర్ జీవితం నుంచి ప్రేరణ పొంది విద్య, నియమ నిష్ఠలతో ముందుకు సాగాలని సూచించారు. మహానేతల జయంతు లను జరుపుకోవడం మన అదృష్టమని, అలాంటి సందర్భాల్లో వారి సేవలను స్మరించు కుంటూ సమాజానికి మన వంతు సేవ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని, అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధిక్ నగర్ సీనియర్ నాయకులు నందు, కాలనీ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి, జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, నాయకులు అంజయ్య, రాము, సంతోష్, ఆనంద్, పి లక్ష్మయ్య సాగర్, సురేష్ సాగర్, రాము, రవి, సుధాకర్, మురళి, శ్రీను తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.





## రాజ్యాంగ నిర్మాతకు పోలీసుల నీరాజనం... నివాళులర్పించిన ఎస్సై రాజ్ కుమార్





మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఏప్రిల్ 14(అక్షరం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి కొత్తగూడ ఎస్ఐ రాజకుమార్ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారుఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కొనియాడారు. సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు

## ఎన్‌టీపీసీ రామగుండం ఒ తెలంగాణలో అంబేద్కర్ జయంతి వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎన్‌టీపీసీ రామగుండం ఒ తెలంగాణలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఉత్సాహభరితంగా, గౌరవప్రదంగా సాగాయి. ఉదయం 6:30 గంటలకు షాపింగ్ కాంప్లెక్స్ వద్ద నుంచి ప్రాభాత భేరి నిర్వహించారు. ఉద్యోగులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం సందేశాలను విస్తరించారుఅనంతరం ఉదయం 9:00 గంటలకు బి.ఆర్. అంబేద్కర్ పార్క్‌లో పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఒ టి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సామంతా, జనరల్ మేనేజర్లు, విభాగాధిపతులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు, ఆలోచనలు, దేశానికి చేసిన అమూల్య కృషిని స్మరించుకున్నారు. ఈ వేడుకలు డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను మరోసారి గుర్తు చేస్తూ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత వృత్తి జీవితంలో ఆచరించాలని ప్రేరణనిచ్చాయి. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ నాయకులు భాస్కర్ రెడ్డి సాగర్ సత్యనారాయణ రెడ్డి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు మహేందర్ నవనీత్ రాథోడ్ రాజ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం ఆర్.జి-1లో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఆర్.జి-1 ఏరియాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం డి. లలిత్ కుమార్ గారు, సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి జీఎం కార్యాలయం వరకు కళాకారులు, సంగీత బృందంతో భారీ ర్యాలీ నిర్వహించారు. జీఎం కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభలో అంబేద్కర్ ఆశయాలపై ప్రసంగాలు, కేక్ కట్ కార్యక్రమం, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సింగరేణి సాంస్కృతిక కళాకారుల నృత్యాలు, గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా జీఎం డి. లలిత్ కుమార్ గారు మాట్లాడుతూ అంబేద్కర్ గారు వివక్షను ఎదుర్కొని ఉన్నత విద్య సాధించి భారత రాజ్యాంగాన్ని రచించి సమానత్వానికి మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సమానత్వం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలు ఆర్.జి-1 పరిధిలోని జీడీకే 1 ఒ 3, 2 ఒ 2ఏ, ఓసీ-5, ఓసీ-11 గనులు మరియు అన్ని విభాగాల్లో కూడా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జీఎం డి. లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు డి. అనిత లలిత్ కుమార్, నాణ్యత విభాగం జీఎం సుజోయ్ మజుందర్, గుర్తింపు కార్మిక సంఘం కార్యదర్శి రంగు శ్రీను, జీఎం కార్యదర్శి కె. చంద్రశేఖర్, వ్యక్తిగత నిర్వాహకుడు ఎం. రవీందర్ రెడ్డి, కోలా మల్లేష్, ఎస్సీ ఉద్యోగుల అనుసంధాన అధికారి దొంత వెంకటేశ్వర్లు, ఎస్టీ ఉద్యోగుల అనుసంధాన అధికారి డాక్టర్ కారమ్ పద్మ, బీసీ ఉద్యోగుల సంఘం సలహాదారు చిలుక శ్రీనివాస్, ఎస్సీ ఒ ఎస్టీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు జనగామ నర్సయ్య, ఆరెపల్లి హరీష్, ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జైపాల్ జాదవ్, బానోత్ ప్రవీణ్ తదితరులు, సీనియర్ ప్రాజెక్టు అధికారి హనుమంత రావు మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# రామగుండంలో త్వరలోనే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు...

**• మంత్రి శ్రీధర్ బాబు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షర నస్

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రామగుండం నగరంలో త్వరలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఐ టి , పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మునిసిపల్ టి జంక్షన్ వద్ద మంగళ వారం నిర్వహించిన అంబేద్కర్ జయంతోత్సవాలకు ఆయన




ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ ఎ ఎస్ , ఐ పి ఎస్ , గ్రూప్ వన్ , టూ , త్రీ , ఫోర్ లాంటి పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి స్థానిక నిరుపేద అభ్యర్థులు వ్యయ ప్రయాసల కోర్చి ఢిల్లీ,హైద్రాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికుడైన సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించి త్వరలోనే అందుబాటులోకి తెస్తామని అన్నారు.స్థానిక ఎం ఎల్ ఎ విజ్ఞప్తి మేరకు నాలెడ్జ్ సెంటర్ తో పాటు అనువైన స్థలాన్ని గుర్తించి అంబేద్కర్ కమ్యూనిటి హాల్ కూడా నిర్మిస్తామని ఇందుకు అవసరమైన నిధులు కూడా సమకూరుస్తామని అన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే బాబా అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. అన్ని వర్గాలకు న్యాయశీ జరగాలని , మహిళల గౌరవం , ఆత్మాభిమానశీ ఇనుమడించాలనే అంబేద్కర్ ఆలోచనా విధానానికి అనుగుణంగా తమ ప్రభుత్వ పథకాల రూపకల్పన జరుగుతున్నదని అన్నారు. రామగుండం నగరంలో దళిత వాడలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఈ రెండేళ్ల కాలంలో 14 కోట్ల రూపాయలు , సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా బ్యాంక్ లింకేజీ కింద మరో 14 కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని వెల్లడించారు. ఇంకా ఎన్ని నిధులైనా వెచ్చించడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు. పార్టీల కతీతంగా అర్హులశీదరికీ ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేస్తామని అన్నారు. రామగుండం నగర ప్రజలు డైనమిక్ వైబ్రెంట్ అని అభివృద్ధి, సంక్షేమానికి సంబందించి మంచి సూచనలు చేస్తే వాటిని ప్రభుత్వ



పరంగా ముందుకు తీసుకెళ్తామని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికి లేని గొప్ప రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన ఘనత డా. బి . ఆర్ .



అంబేద్కర్ దని అన్నారు.అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ నిరుపేదలకు , మహిళలకు సంక్షేమ ఫలాలు దక్కేలా పని చేస్తున్నామని అన్నారు. రామగుండం నగరంలో ఇప్పటికే 2300 మందికి ప్రయోజనం కలిగేలా రూ 15 కోట్ల రూపాయల సబ్సిడీ రుణాలు మంజూరు చేశామని అన్నారు. మహిళలు నుందుకు వస్తే రూ 30లక్షల నుండి రూ 3.00 కోట్ల రూపాయల వరకు కూడా రుణాలు ఇప్పించి స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన ప్రోత్సాహిస్తామని అన్నారు. దళిత వాడల్లో అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. సిమ్స్ వైద్య కళాశాలకు వెళ్ళే దారిలో సింగరేణి అధీనం లో ఉన్న నిరుపయోగ స్థలాన్ని అంబేద్కర్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ పార్కులో రెండు అంతస్థులపైన 20 అడుగుల ఎత్తు లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. రెండతస్థుల భవనాన్ని నాలెడ్జ్ సెంటర్ గా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఎన్ టి పి సి స్వాధీనం లో ఉన్న ఖాజిపల్లి లోని 16 ఎకరాల స్థలం అప్పగిస్తే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కు శాశ్వత భవనం నిర్మిస్తామని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను నిరంతరం కొనసాగిద్దామని పిలుపు నిచ్చారు.సభాధ్యక్షులు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గతంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నామ మాత్రంగా నిర్వహించే వారని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కేవలం ఒక వ్యక్తిగా కాకుండా, కోట్లాది మంది ప్రజల ఆశలకు, ఆశయాలకు ప్రతిరూపంగా నిలిచిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని అన్నారు. ఎన్నో బిజీ కార్యక్రమలున్నప్పటికీ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు అత్యంత ప్రాధాన్యమిస్తూ రామగుండం నగరంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నశీదుకు కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం నగరం పై శ్రీధర్ బాబుకు అభిమానం ఎక్కువని అన్నారు. రామగుండం నగర అభివృద్ధికి ఏమీ అడిగినా కాదనకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి మంజూరు చేయిస్తారని అన్నారు.అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ మహిళలు ఎవరిపై ఆధార పడకుండా తమ కాళ్ళ మీద తాము నిలదొక్కుకోవాలని రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ అవకాశం కల్పించారని అన్నారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన సదవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు , పేదలు పైకెదగాలని



అన్నారు.కాగా ఈ సంధర్భంగా భారత రాజ్యాంగం లోని ముఖ్య లక్షణాలను పేర్కొంటూ మాజీ బి సి కమిషన్ ఛైర్మన్ బి. సి. రాములు రూపొందించిన పుస్తకాన్ని సభికులకు రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. అంబేద్కర్ ప్రజలకు కల్పించిన హక్కులు , భాద్యతలు రాజ్యాంగశీ గొప్పతనం ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలనే తలంపుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి , కమిషనర్ అరుణ శ్రీ తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా సభికులందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. మేయర్ , కమిషనర్ స్వయంగా వడ్డించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేసిన ఘనమైన ఏర్పాట్లను , భారత రాజ్యాంగం ముఖ్య లక్షణాల పుస్తకాన్ని పంపిణీ చేయాలనే ఆలోచనను మంత్రి , ఎం ఎల్ ఎ అభినందించారు. మంచి కార్యక్రమంగా అభివర్ణించారు. ఇదిలా ఉండగా పోలీస్ శాఖ ఆద్వర్యంలో సభా ప్రాంగణంలో అరైవ్ -- అలైవ్ కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రత పై అవగాహన కల్పించడంతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్ పై తెలంగాణ కళాజాతాల బృందం ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య తో పాటు పలువురు కార్పొరేటర్లు , రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ , ఎసిపి ఎం . రమేష్ , సి ఐ ఇంద్రసేనా రెడ్డి , సింగరేణి ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్ తో పాటు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు , ఉత్సవ కమిటీ ప్రతినిధులు కాశీపెల్లి సతీష్ , మైస రాజేష్ , న్యాతరి రాయమల్లు , కొంకటి లక్ష్మణ్ ,పోషశీ , వివిధ పార్టీల నాయకులు , మెప్మా ఆర్ పి లు , అంగన్ వాడీ కార్యకర్తలు , నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్.. ఉచిత నైపుణ్య శిక్షణకు అవకాశం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్స్ ఇంజినీరింగ్ ఌ టెక్నాలజీ (సిపెట్), ఎన్టీపీసీ లిమిటెడ్ రామగుండం సంయుక్తంగా ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాయి. ఈ కార్యక్రమం ఎన్టిపిసి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో భాగంగా మెషిన్ ఆపరేటర్ (ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్) కోర్సు అందుబాటులో ఉంటుంది. మొత్తం 600 గంటల పాటు (సుమారు 4 నెలలు) శిక్షణ ఇవ్వనున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులకు థియరీ మరియు ప్రాక్టికల్ శిక్షణతో పాటు పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాలు నేర్పిస్తారు.అర్హతలు: పదవ తరగతి / ఐటీఐ / ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.వయస్సు పరిమితి: 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలి.ఎంపిక విధానం: అభ్యర్థుల ఎంపికకు పరీక్ష/ఇంటర్వ్యూ నిర్వహించబడుతుంది.దరఖాస్తు విధానం: ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా జఖ్రాజు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలి.ఈ శిక్షణ ద్వారా యువతకు పరిశ్రమల అవసరాలకు సరిపడే నైపుణ్యాలు అందించి, ఉద్యోగ అవకాశాలను పెంచడం లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 9441237207, 9092637088, 8978480207ఈ కార్యక్రమం పూర్తిగా ఉచితం కావడంతో, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

## నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణ రావు



సుల్తానాబాద్,పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 14, అక్షరం న్యూస్.

భారత రాజ్యాంగ నిర్మాత డా,, బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణ రావు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్,బిరుదు రాధాకృష్ణ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత,పట్టణ. మండల అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్,,కౌన్సిలర్లు ఉట్ల వర ప్రసాద్, ఉట్ల ప్రదీప్,కల్లేపల్లి జానీ, పలు గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బీజేపీ ఎన్టీపీసీ రామగుండం మండలం ఆధ్వర్యంలో అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ఎఫ్సీఐ టర్నింగ్ వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించబడింది.

అలాగే ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ 33వ డివిజన్ 49వ బూత్లో కూడా ప్రత్యేకంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ మండల అధ్యక్షులు మిట్టపెల్లి సతీష్ కుమార్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈదునూరి చిరంజీవి, అంతర్గాం మాజీ మండలాధ్యక్షులు భూష్పాక సంతోష్, గొర్రె రాజు, గౌర్ దీప్, లంక వినోద్, ఎన్ రెడ్డి రాజేష్, ఈదునూరి సతీష్, ఈదునూరి రాజేష్, అరెందల తిరుపతి, దుర్గం తిరుపతి, రాము, సంజీత్, హేమంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు




# అంబేద్కర్ జయంతి వేడుకలతో పాటు 'అరైవ్ ఌ అలైవ్' రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ

**• గోదావరిఖని మున్సిపాలిటీ జంక్షన్లో ఘనంగా నిర్వహణ**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్సిపాలిటీ జంక్షన్ చౌరస్తా వద్ద ఘనంగా జయంతి



వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు ఌ వాణిజ్యశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ, రామగుండం మున్సిపల్ మేయర్ మహంకాళి స్వామి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు కొనసాగుతున్న 'అరైవ్ ఌ అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాలులో భాగంగా



ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం సురక్షితమైన ప్రయాణం కోసం రహదారులను నిర్మించినప్పటికీ, వాటిని వినియోగించే వారు క్రమశిక్షణతో, అవగాహనతో వాహనాలు నడపాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, మహిళలు, ఆటో డ్రైవర్లు రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. "నేను భారతదేశ పౌరుడిగా మోటారు వాహన చట్టంలోని అన్ని నిబంధనలను పాటిస్తూ, ఇతరులకు అవగాహన కల్పిస్తూ, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తూ, ప్రమాదాలు జరగకుండా బాధ్యతగా వ్యవహరిస్తాను" అని ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు రమేష్, అనూష, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మడగూడెం గ్రామపంచాయతీలో డా, బి, ఆర్, అంబేద్కగారి135వ జయతి సందర్బంగా వారికి ఘన నివాళులు



మహబూబాబాద్ జిల్లా /గంగారం /ఏప్రిల్ 15(అక్షరం న్యూస్ ) గంగారం మండలం లోని రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా సర్పంచ్ ఈసం సురేష్,దోర, బీరబోయిన సమ్మయ్య పటేల్, యాప సందయ్యతుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను మన రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడని ఆయన కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారుడాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పిసా మొబిలైజర్, దుగ్గారపు దేవేందర్, దుగ్గారపు భూపాల్, జనగం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు..

## థాంక్యూ' తహశీల్దార్





సుల్తానాబాద్,పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 14, అక్షరం న్యూస్.

ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ముస్లిం సమాజానికి సంబంధించిన పలు సమస్యలను తహశీల్దార్ బషీరుద్దీన్ దృష్టి కు తీసుకు వెళ్లడం జరిగిందని సమాజ సేవకులు మహమ్మద్ హకీం తెలిపారు. సమస్య లను సానుకూలంగా విని పరిష్కరించే దిశగా తహశీల్దార్ పట్టణంలో ఒక చోట ఓటర్ మ్యాపింగ్ చేయడానికి క్యాంపు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని మహమ్మద్ హకీం వివరించారు.తమకు సమయం కేటాయించి తమ ఇబ్బందులును ఓపికగా విని సమస్యలను పరిష్కరించే విధంగా సూచనలు చేసిన తహశీల్దార్ బషీరుద్దీన్ కు ముస్లిం సమాజం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రారంభానికి ముందే కూలిపోతున్న పంచాయతీ భవనం!



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఏప్రిల్ 15

(అక్షరం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం.. ఊరి పాలనకు గుండెకాయ లాంటిది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎంతో ఆశతో పునాది వేశారు. నెల రోజుల్లో అట్టహాసంగా ప్రారంభోత్సవం జరగాలి.. కానీ విధి వైచిత్రమో లేక పాలకుల నిర్లక్ష్యమో కానీ, రిబ్బన్ కట్ చేయకముందే ఆ భవనం పేకమేడలా కూలి పోతుంది జంగవానిగూడెం (రాంపురం) పంచాయతీలో జరిగిన ఈ ఘటన.....పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మహనీయునికి ఘన నివాళులు



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఏప్రిల్ 15(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోని కోమట్లగూడెం నేతకానీ కాలనీలో

అన్ని అణగారిన యస్సి, ఎస్టీ బీసీ,బడుగు బలహీన వర్గాల దళిత సంఘాల నాయకులు ప్రజలు, ఆదివాసీ ఉపాధ్యాయ సంఘాలు,అన్ని పార్టీల అధ్యక్షులు కార్యకర్తలు భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించనైనది. అంటరాని తనంతో కులవివక్షతకు గురై కూడా దేశ, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యశించి దేశం, ప్రపంచం గర్వించదగ్గ అత్యున్నత స్థాయికి ఎదిగిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్



ఆదర్శపాయలు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశం గా మన దేశం నిలుస్తుంది, అంటే దానికి కారణం ఆయన మనకు ఇచ్చిన భారత రాజ్యాంగం. సమాన అవకాశాలు, హక్కులు, అందించి, ప్రతి పౌరుడికి రాజ్యాంగ కల్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం కావాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ బాధ్యత కలిగిన పౌరుడి గా ఉండడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే ఘన నివాళి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు (గామ యువనాయకులు దుర్గం రాజు విద్యాసాగర్ మనోజ్ ఈకార్యక్రమంలో (గామ(పజలు దుర్గం సమ్మయ్య నర్సయ్య కిష్టయ్య (పభాకర్ మహేష్ జనగం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పి. గడ్డం వంశీ కృష్ణ కు సన్మానం



సుల్తానాబాద్,పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 14, అక్షరం న్యూస్.

బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణానికి కు విచ్చేసిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ కు పట్టణ యువకులు,క్రీడా కారులు ఘన స్వాగతం పలికారు. ఎం.పి.పట్టణంలోని బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా వాలీబాల్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్ ఎం.పి. గడ్డం వంశీ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధ కృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు,క్రీడా కారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



సుల్తానాబాద్,పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 14, అక్షరం న్యూస్.

బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ సుల్తానాబాద్ పట్టణంలోని బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం.పి. మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే ప్రపంచంలో నేడు భారతదేశం ఆదర్శ దేశంగా నిలుస్తుందని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కేవలం దళితులకు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి వర్గానికి స్ఫూర్తి ప్రదాత గా నిలిచారని, దళితుల హక్కుల కోసం కృషి చేసి రాజ్యాంగంలో భద్రత కల్పించారని ఎం.పీ వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాద రహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలి..

- మానవహారంగా ఏర్పడి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపిన..
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ -:

ప్రమాద రహిత సమాజం కోసం పౌరులందరూ ఏకం కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్,నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డియఫ్ వో సిర్ధార్ విక్రమ్ సింగ్, నగర మేయర్ పునకొల్లు నీరజ ఖమ్మం నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు వాహనదారులలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడం లక్ష్యంతో నిర్వహిస్తున్న అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత మానవహారంగా ఏర్పడి రహదారి నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పోలీసులు ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ వర్గాల ప్రజలు సంయుక్తంగా వేగ నియంత్రణ వంటి నిబంధనలను పాటిస్తూ, సురక్షిత ప్రయాణం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ప్రాణరక్షణకు కీలకమని, మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం ప్రాణాంతకమని అధికారులు అవగాహన కల్పించారు.

## బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యం కావాలి..మంత్రి పొంగులేటి



ఖమ్మం జిల్లా/ కల్లూరు టౌన్/ ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ -:

: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

- తోర్నాల్ మాజీ సర్పంచ్: శివలింగప్ప
- పరిక్ష ఫలితాలు గెలుపు మాత్రమే గమ్యం కాదు
- పరీక్ష తప్పినా మరో అవకాశం ఉంటుంది
- విలువైన జీవితాన్ని కాపాడుకోవాలి



సంగారెడ్డి జిల్లా/మనూర్/ఏప్రిల్ 14/అక్షరంన్యూస్: విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలని, పరీక్ష ఫలితాలు గెలు పు మాత్రమేనని, అవి జీవితంలో గమ్యం కానేకాదని తోర్నాల్ మాజీ సర్పంచ్ శివలింగప్ప అన్నారు.ఇంటర్మీడియట్ ఫలితాల వి దుదల నేపథ్యంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు ఫలితాలు ఆశించినస్థాయిలో రానంత మా త్రాన జీవితం ముగిసిపోదని అపజయాల ను విజయాలకు సోపానాలుగా మార్చుకో వాలనిసూచించారు ధైర్యాన్ని కోల్పోకుండా పరీక్ష తప్పినా పట్టు వదలకుండా మరొక సారి ప్రయత్నిస్తే విజయం సాధించే అవకా శం ఉంటుందని తెలిపారు క్షణికావేషంలో తీసుకునే తప్పుడునిర్ణయాలవల్ల ఎటువం టి ఫలితం ఉండదని, విలువైన జీవితాన్ని గుర్తించి దానిని కాపాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 14: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండలంలో మంగళవారం రఘునాథపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కడారి రవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహనికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి. మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, ఎండి.బాషుమియా, రవి, శివకుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు

# తల్లాడ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

- చలివేంద్రాన్ని ప్రారంభించిన తహశీల్దార్ కర్ణాకర్ రెడ్డి,
- కొణిజర్ల ఎస్సై సూరజ్ ఎంపిడిఓ శ్రీధర్ రాజు,
- సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా/ తల్లాడ/ ఏప్రిల్ 14 / అక్షరం న్యూస్ –:
వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చలివేంద్రం ను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా తహశీల్దార్ టి. కరుణాకర్ రెడ్డి, ఎంపిడిఓ అంబడి శ్రీధర్ రాజు కొణిజర్ల ఎస్సై సూరజ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రస్తుతం ఎండలు అధికంగా ఉండడంతో ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం అని తెలిపారు. ప్రజలు ఎండల్లో తిరక్కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఈ (పిఆర్), కల్లూరు డివిజన్ , ఈఓ ఎస్ యుఎంవి కృష్ణారావు,, వార్డు సభ్యులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# బాబాసాహెబ్ ఆశయ సాధనే లక్ష్యం కావాలి


- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ.



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ –:
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని పలు డివిజన్ లలో జరిగిన వేడుకల్లో ఆయన అతిధి గా పాల్గొని అంబేత్కర్ విగ్రహాలకు పూల మాల లు వేసి శ్రద్దాంజలి ఘటించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన రచించినరాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.ఆయన ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేసి సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని సూచించారు. ఆయన స్ఫూర్తి తో బడుగు, బలహీన, మైనార్టీ,దళిత వర్గాల వారు ఐక్యంగా ఉంటూ రాజ్యాధికారం దిశగా పయనించి అధికారం సాధించాలని ఆకాంక్షించారు.అదే ఆయనకు అర్పించే నివాళి అని అన్నారు.చిన్న రాష్ట్రాల ఏర్పాటు తో నే అభివృద్ధి సాధ్యమన్న ఆయన నినాదం కు అనుగుణంగా రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కేసిఆర్ కూడా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి దానిని సాధించారని అన్నారు.ఆ దిశగా బహుజనులు ఐక్యమై రాజ్యాధికారం సాధించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్,బి ఆర్ ఎస్ నాయకులు యర్రా అప్పారావు,నామవరపు ఈశ్వర్ ,జి.సంఘయ్య,బి ఆర్ ఎస్ నగర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురంలో ఆధ్యాత్మిక ప్రభ హనుమత్ నామస్మరణతో పులకించిన మంత్రి పొంగులేటి నివాసం





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ / కల్లూరు/ ఏప్రిల్ 14 / అక్షరం న్యూస్ –: భక్తిశ్రద్ధలు ఆధ్యాత్మిక పరిమళాల మధ్య కల్లూరు మండలం నారాయణపురం గ్రామం పులకించిపోయింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్వగృహంలో హనుమాన్ చాలీసా పారాయణ ఘట్టం అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ సాగింది. మంగళవారం నాటి పవిత్ర ఘడియల్లో ఆంజనేయ స్వామి స్తోత్ర పారాయణంతో మంత్రి నివాసం ఆధ్యాత్మిక వేదికను తలపించింది.

### కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక ఆరాధన

ఈ పవిత్ర కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాతృమూర్తి పొంగులేటి స్వరాజ్యం సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆయన సతీమణి శ్రీలక్ష్మి రెడ్డి దంపతులు భక్తితో పారాయణం చేశారు. కుటుంబ సభ్యులందరూ ఏకమై సామూహికంగా హనుమాన్ చాలీసా పఠిస్తుంటే ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.

### శుభం భూయాత్ - రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుతూ..

కేవలం ఆధ్యాత్మిక సాధనకే కాకుండా, లోక కళ్యాణార్థం, రాష్ట్ర ప్రజలందరి క్షేమం కోరుతూ ఈ పారాయణాన్ని నిర్వహించారు. "రామదూత" ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# రామగుండం ఎన్టిపిసిలో ఫైర్ సర్వీస్ వీక్2026 ఘనంగా ప్రారంభం





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 14: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం ఆర్ఎస్టీపీపీ కేంద్రంలో ఫైర్ సర్వీస్ వీక్--2026 ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ కమాండెంట్ నవనీత్ కౌర్,
డిప్యూటీ కమాండెంట్ (ఫైర్) ఓ.వి.కె. శాస్త్రి, అలాగే సంస్థ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, సీఐఎస్ఎఫ్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాంబే డాక్ పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అగ్ని ప్రమాదాల నివారణ, అప్రమత్తత, సన్నద్ధతపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందితో ఫైర్ సర్వీస్ ప్రతిజ్ఞ చేయించారు.అగ్ని భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు పాంప్లెట్లు, లీఫ్‌లెట్లు విడుదల చేశారు. ఫైర్ సర్వీస్ వీక్ సందర్భంగా సీఐఎస్ఎఫ్ ఫైర్ విభాగం ఆధ్వర్యంలో వివిధ అవగాహన కార్యక్రమాలు, ఫైర్ డ్రిల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

# తల్లాడ మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ఖమ్మం జిల్లా/ తల్లాడ/ఏప్రిల్ 14 / అక్షరం న్యూస్ –:
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు తల్లాడ మండలంలో ఘనంగా జరిగాయి..మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా తల్లాడ మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ టి. కరుణాకర్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎన్ వెంకటకృష్ణ, వెంకటేష్, ఎంపీడీవో శ్రీధర్ రాజు, ఎంపీఓ ఏనుగు సురేష్, రైతు వేదికలో ఏవో ఎండి తాజుద్దీన్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ రాయల ప్రసాద్, హోమియోపతి గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్లు ప్రత్యూష, నీలిమ, పశు వైద్యశాలలో డాక్టర్ ఆనీస్, గ్రామపంచాయతీల్లో సర్పంచులు పినపాక గ్రామంలో గుర్రం శ్రీను, కొత్త వెంకటగిరి గ్రామంలో దీవెల వెంకటేశ్వర్లు, తెలగవరం గ్రామంలో భూక్యా కాళోజీ,
రంగం బంజర గ్రామంలో దేవరపల్లి శ్రీనివాసరావు, గోపాలపేట గ్రామంలో తళ్ల సుధారాణి వెంకటేశ్వర్లు, అంజినాపురం గ్రామంలో నల్లగొర్ల రాధా కృష్ణయ్య,
మల్లవరం గ్రామంలో కటిక కిరణ్ కుమార్, బాలాపేట గ్రామంలో కోసూరి ధనలక్ష్మి వెంకట నరసింహారావు,
అంబేద్కర్ నగర్ గ్రామంలో మస్కట్ల ఇందిరా బాబు,
నూతనకల్ గ్రామంలో సర్పంచ్ తేలపుట్ట శ్రీదేవి రమేష్,



వెంగన్నపేట గ్రామంలో బోడ మౌనిక బాలకృష్ణ, అన్నారుగూడెం గ్రామంలో గుడ్ల ప్రభాకర్, రెడ్డిగూడెం గ్రామంలో మోదుగు తిరుమల్ రావు, మంగాపురం గ్రామంలో దుగ్గుదేవర నాగ నరసింహారావు, మన్సూర్ తండ గ్రామంలో భూక్యా సౌందర్య శంకర్, బస్వాపురం గ్రామంలో పాశం హైమావతి వెంకటేశ్వర్లు, రామంజవరం గ్రామంలో కిన్నెర వెంకట కృష్ణవేణి, పాత మిట్టపల్లి గ్రామంలో పోట్రు స్వప్న శరత్,లక్ష్మంపురం గ్రామంలో ఇనపనూరి అచ్చమ్మ జయరాజు, కేశవపురం గ్రామంలో వనిగడ్ల మాధవరావు , ముద్దనూరు గ్రామంలో యరమల రామ్మోహన్ రెడ్డి, బిల్లుపాడు గ్రామంలో ఎన్నిక కృష్ణవేణి నరసింహారావు, రామచంద్రపురం గ్రామంలో తోట రామారావు, కలకూడిమా గ్రామంలో తాత సుమతి భాయ్, గొల్లగూడెం గ్రామంలో సర్పంచ్ కోడూరి ఉమాదేవి వీరకృష్ణ, కుర్నవల్లి గ్రామంలో ఎక్కిరాల శేషమ్మఆ గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అధికారులు సర్పంచులు వివిధ వర్గాల సంబంధించిన నాయకులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణకు ఆయన చూపిన దారి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి వారు చేసిన కృషి అపారమని, సమాజంలో ప్రతి వ్యక్తి వారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సర్పంచులు అధికారులు నాయకులు పలు సంఘాల నాయకులు అభిమాన తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

- తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ / ఏప్రిల్ 14 / అక్షరం న్యూస్ –:
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కాపా సుధాకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీను , కార్యవర్గ సభ్యులు కేతపల్లి భాస్కర రావు , జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మార్సకట్ల బాబు , ఈ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరై నియమాలక పత్రాలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క , రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి , సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి



మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీలో పదవులు పొందిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య అంజయ్య షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సవాళ్ల మధ్య సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా అమలు





- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి.
- అభివృద్ధి కాగితాలపై కాదు, క్షేత్ర స్థాయిలో కనిపించేలా చర్యలు..
- ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణం..
- పేదలకు ఇళ్లు, రైతులకు మద్దతు, మహిళలకు ఆర్థిక సాధికారత ప్రభుత్వ లక్ష్యం..
- విద్య పేదలకు నిజమైన ఆస్తి, సమాన విద్యావకాశాలే సమాజ పురోగతికి పునాది..
- ఖమ్మంలో 5 యంగ్ ఇండియా పాఠశాలలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం..
- యువత భవిష్యత్తుకు స్కిల్ డెవలప్‌మెంట్, విద్యా సంస్కరణలు కీలకం..
- కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన.
- తల్లాడ మండలంలో జీపీ భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ కల్లూరు / తల్లాడ, ఏప్రిల్ 14 / అక్షరం న్యూస్ -:

ఆర్థిక సవాళ్ల మధ్య సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

మంగళవారం మంత్రి, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో సుమారు 200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంత అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. యంగ్ ఇండియా పాఠశాలలు అలాంటి ప్రధాన అభివృద్ధి కార్యక్రమాల్లో ఒకటని, ప్రతి పాఠశాల సుమారు 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడుతున్నదని తెలిపారు. అభివృద్ధి కేవలం కాగితాలపై కాకుండా క్షేత్ర స్థాయిలో కనిపించేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో పేదలకు ఇళ్ల నిర్మాణం విస్మరించిందని, ప్రజా ప్రభుత్వం ప్రస్తుతం మొదటి దశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. త్వరలోనే రెండో దశ ప్రారంభించి, తరువాత మూడో, నాలుగో దశల్లో కూడా ప్రతి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా ఇళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు. విద్యే పేదలకు ప్రభుత్వం అందించే అత్యంత విలువైన ఆస్తి అని పేర్కొన్న మంత్రి, ప్రతి నియోజకవర్గంలో సుమారు 25 ఎకరాల్లో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మించి అన్ని వర్గాల, మతాల పిల్లలు ఒకేచోట చదువుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తాను కల్లూరుకు చెందిన వాడినని, కల్లూరు యంగ్ ఇండియా పాఠశాలను పాలేరు కంటే ముందే పూర్తి చేసేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఆరోగ్య రంగానికీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సత్తుపల్లి ప్రాంతంలో రేపు మూడు కొత్త ఆసుపత్రులను ప్రారంభించనున్నామని తెలిపారు. ఒక కోటి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని, తొలి సంవత్సరంలోనే నిరుద్యోగ యువతకు 72 వేల ఉద్యోగాలు కల్పించామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల వరకు 20 వేల 654 కోట్ల రుణమాఫీ, రైతు భరోసా ఎకరాకు 12 వేల వరకు పెంపు, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం కేవలం జీఓలు ఇచ్చిన పంచాయతీ, ఆర్ అండ్ బీ రోడ్ల పనులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేస్తోందని, రాబోయే కాలంలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు. యంగ్ ఇండియా పాఠశాలలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. రహదారి పనులు పూర్తి చేయడానికి రైతులు సహకరించాలని, అవసరమైన చోట భూములు ఇచ్చి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అవసరమైన చోట ప్రభుత్వం ప్రత్యామ్నాయ భూములు కూడా కల్పిస్తుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన జరగడం ఎంతో ఆనంద దాయకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో సుమారు 100 యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తుండగా, ఖమ్మం జిల్లాలో సుమారు 5 పాఠశాలలు నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు. ప్రతి పాఠశాల సుమారు 2500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఉత్తమ విద్యా అవకాశాలు కల్పించడం లక్ష్యమన్నారు. నిర్మాణ పనులకు సంబంధించిన చెల్లింపులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బిల్లులు సమర్పించిన వారంలోనే చెల్లింపులు పూర్తి చేసే విధంగా వ్యవస్థను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ విద్యాసంస్థలు సమాజంలో బలమైన పునాది వేస్తాయని అన్నారు. ఖమ్మం జిల్లాకు మంజూరైన 5 యంగ్ ఇండియా పాఠశాలలను వీలైనంత త్వరగా పూర్తి చేసే దిశగా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా యంగ్ ఇండియా పాఠశాలకు శంకుస్థాపన జరగడం చాలా ఆనంద దాయకమని తెలిపారు. ఇంత ఉన్నత ప్రమాణాలతో ప్రభుత్వమే ఇలాంటి పాఠశాలలను నిర్మిస్తుందని ఎవరూ ఊహించలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి వర్గం కలిసి ఒకేచోట 2500 మంది విద్యార్థులు చదువుకునేలా ఈ పాఠశాలలను రూపకల్పన చేశారని తెలిపారు. విద్య పేద ప్రజల జీవితాలను పూర్తిగా మార్చగలదనే బలమైన నమ్మకం ముఖ్యమంత్రికి ఉందని, అదే దృష్టితో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని అన్నారు. పాత సిలబస్ కారణంగా యువతకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్న నేపథ్యంలో ఏటీసీ కేంద్రాల ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ప్రారంభించారని తెలిపారు. విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తూ, ప్రభుత్వ విద్యాభివృద్ధికి పలు సంస్కరణాత్మక చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ యంగ్ ఇండియా పాఠశాల విద్యా అభివృద్ధికి కేంద్ర బిందువుగా మారుతుందని అన్నారు. మంత్రి ప్రత్యేకంగా పర్యవేక్షణ చేసి ఈ పాఠశాలను రికార్డు సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం తల్లాడ మండలం బాలపేటలో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, తల్లాడ గ్రామంలో 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ లు వసుందర, సారంగపాణి, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పవతి, వాణిశ్రీ, తహసీల్దార్లు బ్రహ్మేశ్వర్ రావు, కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్ రాజు, ఎంపీఓ ఏనుగు సురేష్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులుబాలపేట సర్పంచ్ కోసూరి ధనలక్ష్మి వెంకట నరసరావు, పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

- నియోజకవర్గానికి రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరు
- మొక్కజొన్న రైతుల ఇబ్బందులపై స్పందించిన ఎమ్మెల్యే
- రైతులకు అందుబాటులో ప్రారంభంకానున్న రెండు కొనుగోలు కేంద్రాలు
- వ్యవసాయశాఖమంత్రి తుమ్మలకు అభినందనలు తెలిపిన కూనంనేని
- కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే
- ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /14 ఏప్రిల్/ అక్షరం న్యూస్ : కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని మొక్కజొన్న రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం, సుజాతనగర్, చుంచుపల్లి పరిసర ప్రాంతాలతో పాటు పాల్వంచ పరిసర గ్రామాల రైతులకు అందుబాటులో ఉండేలా కొత్తగూడెం నియోజకవర్గానికి రెండు కొత్త మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి కేంద్రాలను కేటాయించిందని తెలిపారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట కోత దశకు వచ్చిన నేపథ్యంలో అధికారులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరితగతిన కేంద్రాలను ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేసేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. మంజూరైన ఈ కేంద్రాల పట్ల నియోజకవర్గ రైతాంగం, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్: గాంధారి మం డల కేంద్రం లోని రా వు ల క్ష్మ ణ వ ల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త చాకలి చిన్నోళ్ల నరేష్ తల్లిమణెమ్మ ఇటీవలే మృతి చెందారు వి షయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జా జాల సురేందర్ మంగళవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి కు టుంబ సభ్యులకు ధైర్యాన్నికల్పించారు అ నంతరంఅదే గ్రామానికి చెందిన కార్యకర్త చాకలి చిన్న గంగయ్య అనారోగ్యంతో బా ధపడుతున్న విషయాన్ని తెలుసుకొని అత ని ఇంటికివెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలోఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# నూతనంగా నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే రాఘమయి దయానంద్





• ఖమ్మం జిల్లా/ తల్లాడ/ ఏప్రిల్ 14 / అక్షరం న్యూస్

ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి రాష్ట్ర నాయకులు మాట్టా దయానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా తల్లాడ మండలం బాలప్పేట గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాన్ని తల్లాడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే రాఘమయి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించి మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించటం అభినందనీయమని అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే అన్ని వర్గాల ప్రజలకు చట్టసభల్లో రిజర్వేషన్లు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు.

బాలపేట సర్పంచ్ కోసూరి ధనలక్ష్మి వెంకట నరసింహారావు దంపతులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దయానంద్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాసిల్దార్ టి. కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్ రాజు, ఎంపీఓ ఏనుగు సురేష్ బాబు, ఏవో ఎండి తాజుద్దీన్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుపాటి రఘుపతి రెడ్డి,గోవింద శీను, ఐలూరి వెంకట కోట రెడ్డి , తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్, పగడాల లచ్చిరెడ్డి,గంటల వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.





## సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



ఖమ్మం జిల్లా/ తల్లాడ/ ఏప్రిల్ 14 /అక్షరం న్యూస్ –:

తల్లాడ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తన జీవితాన్ని ధారపోసి కుటుంబంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా దేశం కోసం పేదల కోసం పనిచేశారని మహోన్నత వ్యక్తి మేధావి రాజ్యాంగ నిర్మాత డ్రాఫ్ట్ కమిటీ చైర్మన్గా న్యాయవాదిగా అనేక కేసుల్లో స్వాతంత్రం కోసం పని చేసిన యుద్ధ ఖైదీలను విడిపించుకోవడం కోసం కృషి చేశారని అన్నారు అంబేద్కర్ మరియు కమిటీ రచించిన రాజ్యాంగం నేడు ప్రమాదంలో పడిందని గత 12 సంవత్సరాల నుంచి బిజెపి ప్రభుత్వం లో అది మరింత ఎక్కువైంది అని అన్నారు ప్రస్తుతం మనం ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలంతా కలిసి పనిచేయాలని ఏ రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా పదవులు పొంది అదే రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర నేటి బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని ప్రభుత్వ సంస్థలన్నీ తమ పార్టీ సంస్థలుగా పనిచేస్తున్నాయని సిబిఐ ఈడి కోర్టులు ఈసీ తదితర సంస్థలన్నీ కాపాడుకోవడం కోసం అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఇచ్చిన హక్కులను కాపాడుకోవడం కోసం మనమందరం కలిసి పనిచేయటమే అంబేద్కర్ ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు నల్లమోతు మోహన్ రావు షేక్ మస్తాన్ గుంటుపల్లి వెంకటయ్య సత్యనారాయణ రాజు కృష్ణారావు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలడుగు లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం జిల్లా/ వైరా/ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్ –:

వైరా మండలం లోని పాలడుగు గ్రామంలో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మండలం లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం లేక రైతులు మొక్కజొన్నలు అమ్ముకునే పరిస్థితి లేక ఇబ్బందులు పడుతున్నారు. మొక్కజొన్న రైతులు పాలడుగు సమీప గ్రామం గొల్లపూడి లో మంగళవారం మండుటెండలో రెండు గంటల పాటు రాస్తా రోకో నిర్వహించి సమస్యను అధికారుల దృష్టికి తెచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వెంటనే మార్క్ ఫెడ్ అధికారులను సంప్రదించి పాలడుగులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ,పాలడుగు సర్పంచ్ గద్దల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత బిప్రతి ఒక్కరి బాధ్యత

• బిఅంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 14/అక్షరంన్యూస్: అంబేద్కర్ జయంతి సంద ర్భంగా, అరవ్ అలైవ్ కార్యక్రమంలో భాగం గా, జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేర కు, ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం రోడ్డు భద్రతపై, పట్టణ ప్రజలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంతో పాటు ప్రతిజ్ఞ కా ర్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగాఎల్లారెడ్డిసర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారె డ్డి ఎస్పైమహేష్ కుమార్ ముందుగా అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. అనంతరం ప ట్టణ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలప్రాముఖ్య త,రోడ్డుప్రమాదాల నివారణ చర్యలు,ద్విచ క్ర వాహనదారుల హెల్మెట్ వినియోగం మ ద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపైఅవగాహనకల్పించారు. అనంత రం ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి ఎస్ఐ మహేష్ కుమార్ ఎస్ ఐ 2బాలసుబ్రహ్మణ్యం చారి కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ ప్రజలకు, ఆ టోలారీడ్రైవర్లకు, రోడ్డు భద్రత నియమాల ను పాటిస్తూ, సురక్షితంగాప్రయాణిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలోము నిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మునిసిపల్ కమిషనర్ మహేష్ మునిసిపల్ కౌన్సిలర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాది ముబా రక్ చెక్కుల పంపిణీ

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 14/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళ వారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ భాగ్యవతి హాజరయ్యారు ఈ సంద ర్భంగా వారు మండల కేంద్రానికి చెందిన 70 మంది కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ లబ్ధిదారులకు తమచేతులమీదుగా చెక్కు లనుఅందజేశారు. ఈకార్యక్రమంలో డిప్యూ టీ తాసిల్దార్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెం ట్ శ్రీకాంత్, మునిసిపల్ కౌన్సిలర్లు సిద్ధి శ్రీధ ర్ గుప్తా, గాదె తిరుపతి,సయ్యద్ గఫార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ గౌడ్, కు రుమసాయిబాబా, అజహర్ ఖాద్రి, తదిత రులు లబ్ధిదారులు పాల్గొన్నారు



# అంగన్వాడీల అభివృద్ధే మా లక్ష్యం





• వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్
• అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ..
• దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ..
• వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ఖమ్మం జిల్లా / వైరా / ఏప్రిల్ 14 / అక్షరం న్యూస్ –వైరా స్థానిక వైరాలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత అధ్యక్షతన, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నియోజకవర్గ పరిధిలో గల అంగనవాడి టీచర్ల అందరికీ స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం మరియు దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వానికి దీటుగా తమ ప్రభుత్వం అంగనవాడిలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, నియోజకవర్గ పరిధిలోగల అంగనవాడి టీచర్లు పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య దృశ్య సరైన సమయంలో సరైన పద్ధతిలో పారదర్శకతతో కూడిన సేవలు అందించాలని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంగన్వాడీలకు ఇచ్చిన హామీలన్నిటిని ప్రభుత్వం త్వరలో పరిష్కరించబడతాయని, త్వరలోనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 15,000 అంగనవాడి టీచర్ల ఉద్యోగ భర్తీకై నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని , వైరా నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏదైనా అంగనవాడి కేంద్రం అద్దె భవనాలలో నడుస్తున్నట్లయితే తన నిధుల ద్వారా శాశ్వత పరిష్కారంలో మార్గంగా పక్కా భవనాలు నిర్మించడం జరుగుతుందని దానికి అనుగుణంగా ఇప్పటికే అద్దె భవనాలలో నడుస్తున్న అంగన్వాడి కేంద్రాలను గుర్తించి ఒక నివేదిక తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందించడం జరిగిందని, త్వరలోనే శాశ్వత ప్రాతిపదికన బిల్డింగ్ నిర్మాణాలు చేపడతామని అంగన్వాడీ టీచర్లకు హామీ ఇచ్చారు. అదేవిధంగా గతంలో టీచర్లు రాతపూర్వకంగా 16 రిజిస్టర్లలో తమ కేంద్రంలో నమోదైన లబ్ధిదారుల యొక్క వివరాలు వారికి అందిస్తున్న సేవలు లిఖితపూర్వకంగా రాయాల్సి ఉండగా మన ప్రభుత్వం దానికి స్వస్తి పలుకుతూ కాలానుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్మార్ట్ ఫోన్లు అందజేయడం జరిగిందని, తద్వారా ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్ రమ్మని విధి నిర్వహణ ఒక బాధ్యతగా కాకుండా సేవా రూపంలో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చిన లబ్ధిదారులకు అందజేసినట్లయితే తమ జన్మ ధన్యం అవుతుందని, నియోజకవర్గ పరిధిలో గల అంగనవాడి టీచర్లు క్షేత్రస్థాయిలో క్యాటగిరిల వారీగా పౌష్టికాహారం అందజేస్తూ ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం అవుతున్నారని కొనియాడారు. వైరా నియోజకవర్గ పరిధిలో అతి తీవ్ర పోషణ లోపం, తీవ్ర పోషణ లోపం, పోషణ లోపం లేకుండా సరైన సమయంలో సరైన విధంగా పౌష్టికారము అందజేసి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే కాకుండా, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా పూర్వ ప్రాథమిక విద్య అందజేసినట్లయితే మెరుగైన ఫలితాలు రాబట్ట వచ్చు అని, ఎప్పటికప్పుడు అంగన్వాడి కేంద్రాల పరిశుభ్రతతో పాటు ఆటపాటలతో చదువుకునే విధంగా అహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ యొక్క స్మార్ట్ ఫోన్ ను సరైన పద్ధతిలో సక్రమంగా వినియోగించుకోవాలనిఎప్పటికప్పుడు లబ్ధిదారుల హాజరు శాతం, అందిస్తున్నటువంటి సేవలు అందులో పొందుపరుస్తూ ఎప్పటికప్పుడు జిల్లా స్థాయి అధికారులకు నివేదిక అందజేసి పోషణ లోప రహిత నియోజకవర్గంగా జిల్లాలోని ముందుండాలని కోరారు. అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, వారిలో మనోధైర్యం ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు సాధారణ ప్రజానీకానికి దీటుగా వారికి సమాజంలో మంచి గుర్తింపు రావాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఖజానాలో తక్కువ మొత్తం ఉన్నప్పటికీ దివ్యాంగుల విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా వారి అవసరాలకు వారి ఆర్థికంగా , వ్యాపార రంగాలలో, విద్యారంగాలలో, ముందంజలో ఉండాలనే ప్రధాన ఉద్దేశంతో విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు, ల్యాప్టాప్స్ , స్కూటీలు ( త్రి చక్ర వాహనాలు), ఆధునికా బ్యాటరీ వీల్ చైర్స్ ,బ్యాటరీ ట్రై సైకిల్స్, ట్రై సైకిల్స్ అందజేయడం జరుగుతుందని, ఈరోజు నియోజకవర్గానికి 12 స్కూటీలు మంజూరు చేసి వికలాంగుల పక్షపాతిగా నిలిచిన జిల్లా సంక్షేమ అధికారిణి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిడిపివోలు దయామని, కమల ప్రియ, బాల త్రిపుర సుందరి, నియోజకవర్గ స్థాయి, ప్రజాప్రతినిధులు ,మండల అధికారులు, సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.





## అరైవ్ అండ్ అలైవ్' రోడ్డు భద్రతపై అవగాహన



మంచిర్యాల జిల్లా/ మందమర్రి ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ –:

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని మందమర్రి చౌరస్తా వద్ద అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ లు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు కొనసాగుతున్న 'అరైవ్ అండ్ అలైవ్' రోడ్డు భద్రత వారోత్సవాలులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, రోడ్డు భద్రత అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలను నివారించొచ్చని, ప్రతీ వాహనదారుడు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం సురక్షితమైన ప్రయాణం కోసం రహదారులను నిర్మించినప్పటికీ, వాటిని వినియోగించే వారు క్రమశిక్షణతో, అవగాహనతో వాహనాలు నడపాలని సూచించారు. ఆటో డ్రైవర్లతోపాటు ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమం లో పాల్గొన్న ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. "నేను భారతదేశ పౌరుడిగా మోటారు వాహన చట్టంలోని అన్ని నిబంధనలను పాటిస్తూ, ఇతరులకు అవగాహన కల్పిస్తూ, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తూ, ప్రమాదాలు జరగకుండా బాధ్యతగా వ్యవహరిస్తాను" అని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, మందమర్రి సిఐ పర్శ రమేష్, ఎస్ఐ గొపతి నరేష్, ప్రజాప్రతినిధులు, యువత, ఆటో డ్రైవర్ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ కు వినతి పత్రం ఇచ్చిన ఆర్టిజన్లు.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ –:

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర గనులు ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా తమ విద్యుత్ సమస్యలు పనిచేస్తూ జీవిస్తున్నామని చాలీచాలని వేతనంతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఆర్టిజన్లకు ఏపీ ఎస్సీబీ రూల్స్ ఇప్పించాలని విద్యా అర్హతను బట్టి కన్వర్షన్ చేయాలని అనుమాండ్ కార్మికులకు ఆర్టిజన్ గా గుర్తించాలని జీవో నెంబర్ 11 ప్రకారం పిసిరేట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ మంత్రి తో మాట్లాడి తమకు న్యాయం చేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సత్యనారాయణ, శ్రీకాంత్, పవన్, రమేష్, వికాస్, సదానందం, లక్ష్మిరాజ్యం, సాయి రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

•కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.

•ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు.



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సింగరేణి పాఠశాల ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి రాజ్యాంగం నిర్మించిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. నేటి యువత అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా అంబేద్కర్ భవనానికి 50 లక్షలు మంజూరు చేస్తానని మంచి భవనాన్ని కట్టిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మంచిర్యాల డిసిపి ఎంగిడి భాస్కర్, అంబేద్కర్ సంఘం సభ్యులు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలోఘనంగా అంబేద్కర్ జయంతి

చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్ )

మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయములో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీ.మనోహర్, కౌన్సిలర్ లు, నాయకులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



# సమానత్వం కోసం కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





•తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ – :

సమాజంలో సమానత్వ కోసం కృషి చేసిన కృషివలుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.

మంగళవారం ఏరియాలోని సింగరేణి గ్రీన్ పార్క్‌లో భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాల శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన పంచశీల జెండాను ఆయన ఆవిష్కరించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ గ్రీన్ పార్క్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన, కేక్ కటింగ్ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ హిందీ పండిట్ జామి ప్రసాద్ రావు రాసిన పుస్తకాన్ని మరియు ఆయన రచించగా, డి.జి.ఎం (ఐ.ఇ) కె. కిరణ్ కుమార్ సంగీతం అందించిన 'అంబేద్కర్ థీమ్ సాంగ్'ను ఆవిష్కరించారు. కమ్యూనికేషన్ సెల్ బృందం ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ముఖ్య అతిది మంత్రి జి.వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని కొనియాడారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొత్త బొగ్గు గనుల ఏర్పాటు ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. సింగరేణిని మరింత లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియాజనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సింగరేణి అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. గుర్తింపు యూనియన్ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణే తమ ధ్యేయమని తెలిపారు.గౌరవ అతిథిలుగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మంచిర్యాల డీసీపీ ఎంగిడి భాస్కర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జి.ఎం జి.ఎల్. ప్రసాద్ (కన్వీనర్), డి.జి.ఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్ (అధ్యక్షుడు), ఎస్. రమేష్ ( ప్రెసిడెంట్), శ్రీ ఎస్. సురేష్ (డి.జీ.ఎం ఎఈ.అండ్ ఎం),ఎస్. శ్రీధర్ ఎస్.ఈ సివిల్), ఎ. చంద్రమౌళి (ఎస్.సి ఎంప్లాయీస్ లైజన్ ఆఫీసర్),జి. బాబు (ఎస్.టి ఎంప్లాయీస్ లైజన్ ఆఫీసర్), దాసరి సుదర్శన్,(వైస్ ప్రెసిడెంట్ సింగరేణి కాలరీస్ ఎస్సీ మరియు ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్),కె. హరి రామకృష్ణ (ఎస్.సి.అండ్ ఎస్.టి వెల్ఫేర్ అసోసియేషన్),టి.తారాచంద్ (ప్రెసిడెంట్), బానోత్ తిరుపతి (ఎస్.టి వెల్ఫేర్ అసోసియేషన్), మహ్మద్ ముస్తఫా (బీసీ ఎంప్లాయీస్ లైజన్ ఆఫీసర్),పి.రాజు (వైస్ ప్రెసిడెంట్), కార్యక్రమానికి డి.వై పి.ఎం ఎం.డి ఆసిఫ్, మరియు సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. భారీ సంఖ్యలో ఉద్యోగులు అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత.



రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.

మంచిర్యాల జిల్లా/మందమర్రి/ ఏప్రిల్ 14/అక్షరం న్యూస్ –:

రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, అలీప్ సంస్థ సంయుక్త కార్యదర్శి కవిత రాజేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, రాంప్ ప్రాజెక్టు అధికారి మహమ్మద్ ఖాసీం, చెన్నూర్ మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ వినీత్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ కు 400 కుట్టు మిషన్లను కేటాయించి మహిళలకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో కుట్టు శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందాలని, కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని, ఇదే తరహాలో భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించడం జరుగుతుందని, పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మహిళ రిజర్వేషన్ పొందుపరిచారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు కుటుంబ యజమానిగా గుర్తిస్తూ ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డు అందించి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా దాదాపు 3 వేల కోట్ల రుణ సదుపాయం కల్పించి మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మిషన్లను అందించడం జరిగిందని, అర్హత కలిగి కుట్టు మిషన్ రానివారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధిలో భాగంగా స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని, బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించి ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహిస్తుందని తెలిపారు. రుణం పొందిన సంఘాల మహిళలు సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే మళ్లీ రుణం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, వివిధ రకాల వ్యాపారాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటుచేసిన 15 రోజుల శిక్షణ కార్యక్రమంలో అందించిన శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని తెలిపారు. అంతకుముందు చెన్నూర్ మండలం సోమనపల్లి లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టి విద్యారంగాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటులో భాగంగా సోమనపల్లిలో చేపట్టిన పాఠశాల నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జూనియర్, సీనియర్ విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహాలు, అంతర్గత రహదారులు, విద్యుత్ సరఫరా ఇతరత్రా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పాఠశాల నిర్మాణంలో 3 బదిలీలలో పనులు చేయించాలని, 400 మంది కార్మికులతో పనులను వేగవంతం చేయాలని తెలిపారు. నిర్మాణానికి కావలసిన సామాగ్రి, ఇసుక ఇతర అన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని, ఈనెల 28వ తేదీ నుండి జూన్ 28వ తేదీ వరకు పాఠశాలకు సంబంధించి అన్ని పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల సముదాయం సంబంధిత పటాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవర్ల తల్లిదండ్రులకు ఎస్సై కౌన్సిలింగ్



ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 13(అక్షరం న్యూస్) 'అరైవ్-అలైవ్' రోడ్స్ సేఫ్టీ కార్యక్రమం. పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేష్భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, ఓదెల మండలంలో పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పొత్కపల్లి, గుంపుల, గుడెం, బాయమ్మపల్లి, కొలనూర్ మరియు పొత్కపల్లి పీఎస్ పరిధిలోని అన్ని గ్రామాల్లో 'అరైవ్-అలైవ్' రోడ్స్ సేఫ్టీ అవగాహన కార్యక్రములో 18 ఏళ్ల లోపు మైనర్‌లు డ్రైవింగ్ చేస్తున్న వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కౌన్సిలింగ్.పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేష్ నేతృత్వంలో జరిగిన కార్యక్రములో మైనర్ డ్రైవర్ల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ :ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ గారు మాట్లాడుతూ,

మైనర్ డ్రైవింగ్ శిక్ష: మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం 3 సంవత్సరాల జైలు, ?25,000 జరిమానా, వాహనం స్క్రాప్‌గా మార్చడం.తల్లిదండ్రుల బాధ్యత: పిల్లలకు వాహనాలు అందించడం పరోక్ష అపరాధం---జరిమానా, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు.రోడ్స్ సేఫ్టీ నియమాలు: హెల్మెట్ తప్పనిసరి, సీట్ బెల్ట్ వాడటం, స్పీడ్ లిమిట్ పాటు, మద్యం/మొబైల్ ఫోన్ నిషేధం, డిఫెన్సివ్ డ్రైవింగ్.కౌన్సిలింగ్‌లో పాల్గొన్న తల్లిదండ్రులు పిల్లల రోడ్డు భద్రతను నిర్ధారించి, మైనర్ డ్రైవింగ్ పూర్తిగా ఆపుతామని ప్రతిజ్ఞ చేశారు.అరైవ్-అలైవ్' ఉద్యమంలో భాగంగా రోడ్డు మరణాలను 30% తగ్గించే లక్ష్యంతో ఓదెల మండల వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు.

## మండలం లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 13 (అక్షరం న్యూస్)

మండల వ్యాప్తంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు వివిధ గ్రామాలలో నాయకులు అంబేద్కర్ యువజన నాయకులు మరియు సర్పంచులు ఉప సర్పంచ్లు స్థానిక నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు రు ఈ సందర్భంగా ఓదెల కొలనూరు మడక. కనగర్తి. పోత్కపల్లి గూడెం గుంపుల కొమిర గ్రామాలలో బీహార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అంతేకాకుండా ప్రతి గ్రామంలో బీహార్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఒక పండుగ వాతావరణంలో నిర్వహించారు బిఆర్ అంబేద్కర్ చూపించిన మార్గాలలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన కొనసాగించాలని అన్న అంతేకాకుండా బడుగు బలహీన పేద వర్గాలకు రాజ్యాధికారం రావాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన మహానుభావుడని అణగారిన వర్గాల దగ్గర రాజ్యాధికారం ఉండటం వల్ల బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగడం లేదని నేపంతో ఓటు హక్కుతో తమ నాయకుడిని ఎన్నుకునే హక్కు కల్పించిన మహా నేత బిఆర్ అంబేద్కర్ అని అన్నారు ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి అక్షరం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 14: శేరిలింగంపల్లి గోపి నగర్ అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ అధ్యక్షులు బృందం ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్. శేరిలింగంపల్లి లోని ముఖ్య కూడలి జిహెచ్ఎంసి కార్యాలయం కి కూతవేటు దూరంలో ఉన్న గోపి నగర్ బాపూనగర్ ప్రశాంత్ నగర్ నెహ్రూ నగర్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా గొప్పగా నిర్వహించడం జరిగింది. ఉదయం 11 గంటలకు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో పూలతో సత్కరించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఆర్థిక సామాజిక విద్యా వైద్యం అన్ని రంగాల్లో కూడా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ పేదలందరికీ న్యాయం జరిగే విధంగా పోరాటం చేయక తప్పదని అంబేద్కర్ బాటలోనే మనం ఉద్యమం చేసి అధికారం సాధించుకొని బహుజనులకు న్యాయం చేసే వరకు అధికారం అనే. కి. సంపాదించుకునే వరకు పోరాడుదామని బహుజనులకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులుతన సందేశంలో బహుజనులందరూ ఏకం కావాలని ఐకమత్యంతో అధికారం సాధించాలని బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క పోరాట బాటలో నడిచి అధికారం సాధించాలని 79 సంవత్సరాల స్వాతంత్రంలో కూడా మనకు న్యాయం జరగలేదు సామాజిక న్యాయం ఆర్థిక న్యాయం విద్య వైద్యంలో కూడా మనకు న్యాయం జరగలేదు మనమెంతో మనకంత మన ఓట్లు మనం వేసుకొని సమస్యలను అధిగమించి అధికారం సాధించడమే గొప్ప విషయమని పేర్కొనడం జరిగింది. ఈ పోరాటంలో బహుజనులందరూ కలిసి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు అధ్యక్షులు రమేష్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ కార్యవర్గ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు, ఉపాధ్యక్షులు సత్యం, పండు గౌడ్, మహమ్మద్ గౌస్, ఎండి ముక్రం, సభ్యులందరూ చుట్టు కాలనీలా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గోపి నగర్ బాపూనగర్ ప్రశాంతి నగర్ నెహ్రూ నగర్ అన్ని కాలనీలో ఊరేగింపుగా వెళ్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో బహిరంగ సభ అంబేద్కర్ భవన్ దగ్గర నిర్వహించడం జరిగింది.

## అంబేద్కర్ ఆశయ సాధనే యువత లక్ష్యం కావాలి

• అంబటి శ్రావణ్ కుమార్ యాదవ్.



• ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు.

పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ –:

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గంలోని ఓదెల మండలం కొలనూరు గ్రామంలో తెలుగు ఇన్వెస్టర్ ఎస్ కే యూట్యూబ్ ఛానల్ వ్యవస్థాపకులు అంబటి శ్రావణ్ కుమార్ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్య మరియు ప్రాథమిక హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కేవలం విగ్రహాలను స్మరించుకోవడమే కాకుండా, ఆయన చూపిన బాటలో నడవడం మనందరి కనీస బాధ్యత అని ఉద్ఘాటించారు. నేటి యువత చదువు,క్రమశిక్షణ మరియు సామాజిక సమానత్వం వంటి విలువలను తమ జీవితాల్లో ఆచరణలో పెట్టినప్పుడే బాబాసాహెబ్‌కు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని వారు పిలుపునిచ్చారు.జై భీమ్ నినాదాల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో మాటూరి ఉపేందర్,పల్లె సుమన్,పల్లె సతీష్,బెజ్జాల రమేష్,చేనిగరపు నాగరాజు,తదితరులు పాల్గొని అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు.

## యువత ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి

• బీసీ జేపీసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ –:

మనోవేదనకు గురై యువత ఆత్మహత్యల బాట పట్టడం సామాజిక ఆవేదనకు గురిచేస్తోందని, ఆత్మహత్యలు దేనికీ పరిష్కారం కావని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష పేర్కొన్నారు. మంగళవారం పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొమరే గ్రామంలో 28 ఏళ్ల యువకుడు, సిద్దిపేటలో ఎంబీబీఎస్ విద్యార్థిని వంటి ఎంతో మంది యువత చిన్న చిన్న సమస్యలకే బలవన్మరణాలకు పాల్పడటం అత్యంత బాధాకరమని అన్నారు. యువత ఇటువంటి విపత్కర నిర్ణయాలు తీసుకోకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తరహాలోనే ప్రత్యేక కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. సైకాలజిస్టుల ద్వారా గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించి యువతను మనోవేదన నుంచి బయటకు తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఇలాంటి టోర్నమెంట్ల ద్వారా యువకులు ఒకరినొకరు కలుస్తూ తమ భావాలను పంచుకోవడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మే 9న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,జ్యోతిరావు పూలే వంటి మహనీయుల పోరాటాలను గుర్తుచేస్తూ,మహిళల హక్కుల కోసం, ఆస్తి హక్కుల కోసం వారు చేసిన త్యాగాలు మరువలేనివని కొనియాడారు. వారి ఆశయ సాధనలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపేట సర్పంచ్ మెడగొని శ్రీనివాస్, ఉప సర్పంచ్ మేకల కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు రాజశేఖర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డిలతో పాటు క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు శ్రవణ్, వెంకటేష్, కిట్టు యాదవ్, రఘు,మీడియా ఇంచార్జ్ తదితర బీసీ నాయకులు, యువకులు పాల్గొన్నారు

## ఇంటర్మీడియేట్ ఫలితాల్లో మంచి ర్యాంకులు సాదించిన పద్మశాలి ముద్దు బిడ్డలకు సన్మానం



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 14 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం, యువజన సంఘం అద్యక్షులు పచ్చునూరి తిరుపతి,అనుమల్ల సత్యం ఆద్వర్యంలో నిన్న వెలువడిన ఇంటర్మీడియేట్ బోర్డు ఫలితాల్లో మంచి ర్యాంకులు సాదించిన ఉత్తమ పద్మశాలి ముద్దుబిడ్డలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన మాజీ జడ్పీటీసీ సభ్యులు ఇప్పనపల్లి సాంబయ్య, జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ వల్లాల క్రిష్ణహరి లు మాట్లాడుతూ మంచి ర్యాంకులు సాదించిన పిల్లలు పద్మశాలి కులానికి మంచి పేరు తెచ్చిపెట్టారని, ఇలాగే అన్ని రంగాలలో ముందు ఉండి పట్టణ పద్మశాలి కుటుంబాలకు మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి వల్లాల జగన్ ,యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ,గౌరవ అద్యక్షులు దండె రాజయ్య , సబ్ కమిటి చైర్మన్ ఎన్నం మునిందర్,ఉపాధ్యక్షులు కొక్కుల కనుకయ్య,వెంకటేశం జాయింట్ సెక్రటరీ దూస రాము,కార్యవర్గ సభ్యులు మహేశుని మల్లేశం,దండె క్రిష్ణ జక్కని మల్లేశం,మంచికట్ల మల్లేశం,అనుమల్ల లక్ష్మిరాజం,,మంచికట్ల విఠల్, దూస లక్ష్మినర్సయ్య, ఉడుత శంకరయ్య, స్వర్గం శ్రీనివాస్ ఎలిగేటి ప్రసాద్, ఎలిగేటి క్రిష్ణహరి వల్లాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసువాహనం ఢీకొని ఏఎస్ఐ మృతి

సంగారెడ్డి జిల్లా/నారాయణఖేడ్: మనూర్/ ఏప్రిల్14/ అక్షరంన్యూస్:పోలీసు వాహనం ఢీకొని ఏఎస్ఐ మృతి చెందిన సంఘటన మనూర్ మండలంలోచోటుచేసుకుంది. మ నూర్ ఎస్సై కోటేశ్వరరావు తెలిపిన వివరా ల ప్రకారం సోమవారం రాత్రి10:15 నిమి షాలకు ఏఎస్ఐ విధులు నిర్వహిస్తున్న కర్ర గోవిందు నాయక్ కానిస్టేబుల్ వెంకటేశం, హోంగార్డ్ రామారావులు విధి నిర్వహణలో భాగంగా పెట్రోలియం కు వెళ్లడానికి సిద్ధమ య్యారు అన్నారు మొదటి పాయింట్ గా పోలీస్ స్టేషన్ ముందు గల తహసిల్దార్ కా ర్యాలయం ముందు ఫోటో దిగడానికి ఏ ఎస్ఐ గోవింద నాయక్ కానిస్టేబుల్ వెంకటే షము నడుచుకుంటూ వెళ్లారు హోంగార్డ్ రాములు ను పోలీసు వాహనం తీసుకోనీ రమ్మనగా డ్రైవర్ రామారావు అతివేగంగా అజాగ్రత్తగా వాహనం నడుపుతూ నడుచు కుంటూ వెళుతున్న ఏఎస్ఐ కర్ర గోవింద నాయక్ నుబలంగాఢీకొట్టినట్లుతెలిపారు గాయపడిన గోవింద నాయక్ ను వెంటనే నారాయణఖేడ్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా తుది శ్వాస విడిచినట్లు తెలిపారు ప్రమాదానికి కారణమైన సిర్గాపూర్ మండలం పటేల్ తాండకూ చెందిన హోంగార్డ్ ప్రస్తుతం పరా రీలో ఉన్నాడనీ మృత్యుడికి భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారని తెలి పారు మృతుని కుమారుడు సుప్రీత్ నాయ క్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు ఎలాంటి అ వాంఛనీయ ఘటన చోటు చేసుకోకుండా డిఎస్పి వెంకటేష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మనూ ర్ ఎస్సై కోటేశ్వరరావు ఎస్సై శ్రీశైలం లు పర్యవేక్షించారు



## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ ఏప్రిల్ 14/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధి లోని 5వ వార్డ్ గండిమాసానిపేట శివారు లోనిఏద మినిస్ట్రీస్,ఏద వర్షిప్ సెంటర్11 వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఏదమిని స్ట్రీస్ వ్యవస్థాపకులైన బ్రదర్ శ్రీనివాసాచా రి సిస్టర్ హెప్సిబాచారితో కలిసి చలివేంద్రా న్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదిసంవత్సరాలుగా ప్ర జల దాహార్తిని తీరుస్తూ వారి దీవెనలు ఆశీ ర్వాదాలు తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు అనంతరం మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తో పాటు మునిసిపల్ కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులను శా లువాలతో ఘనంగాసత్కరించారు ఈ కా ర్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్లు సయ్యు ద్ గఫార్, గాదె తిరుపతి, డిసిసి ఉపాధ్యక్షు డు మంచిర్యాల విద్యాసాగర్, రఫీక్, ప్రశాం త్ గౌడ్, పప్పు వెంకటేశం తదితరులు క్రైస్త వ సోదరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ కు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ నివాళి



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 14/ అక్షరం న్యూస్ –:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధన రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలకు అనుగుణంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సంఘాలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609